

# భక్తి శ్రద్ధలతో రంజాన్

## మసీదుల్లో ప్రార్థనలు

## ఆలింగనాలు, శుభాకాంక్షలతో సందడి

విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ : విశాఖ నగరంలో రంజాన్ వేడుకలను గురువారం సంబరంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో హిందూ-ముస్లిం ఐక్కడ కనిపించింది. రంజాన్ సందర్భంగా మసీదులను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చేశారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జగదాంబ జంక్షన్ వద్ద గల మక్కా మిగతా 2లో






నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

శుక్రవారం 12-4-2024 పేజీలు 58

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# వైసీపీలో 'తొలి' మార్పు జరిగేనా...?

## -ఎంపీ అభ్యర్థి 'బూడి'ని మాడుగులకు పంపిస్తారా...!-గవర, కాపులకే ఇచ్చే యోచనలో వైసీపీ అధిష్టానం-సీఎం రమేష్‌కు ధీటైన వ్యక్తి కోసం అన్వేషణ

విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ :అనకాపల్లి ఎంపీ అభ్యర్థి మార్పు విషయంలో వైసీపీ ఆలోచిస్తోంది. సరైన అభ్యర్థి కోసం ఇంకా అన్వేషణ కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన ఆ పార్టీ మరింత జనాకర్షక అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది. సామాజిక సమీకరణాల నేపథ్యంలో అనకాపల్లి నుంచి బలమైన కాపు, గవర కులాలకు చెందిన వారికి ఎంపీ సీటు కేటాయించాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకు తగ్గ అభ్యర్థి కోసం తీవ్ర స్థాయిలో కసరత్తును తీవ్రతరం చేసింది. బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్‌ను ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దించిన సంగతి తెలిసిందే. ఆయన గత వారం రోజులుగా అనకాపల్లిలో మకాం వేసి నిరంతరం ప్రచారం హోరెత్తిస్తున్నారు. అయితే అందుకు ధీటుగా ఉన్న వ్యక్తి కోసం వైసీపీ కార్యాచరణ ముమ్మరం చేసింది. అదే జరిగితే బూడి ముత్యాలనాయుడును మాడుగల నియోజక వర్గ అభ్యర్థిగా పోటీ చేయించి కొత్త అభ్యర్థిని అనకాపల్లిలో ప్రకటించాలని చూస్తోంది. ఈ విషయం వైసీపీ ముఖ్య నేతల ద్వారా కేడర్‌లో విస్తృతంగా ప్రచారం



జరుగుతోంది. అనకాపల్లి స్థానంపై తొలి నుంచి వ్యూహాత్మక రాజకీయం సాగించిన వైసీపీ ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా మార్పులు, చేర్పులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లి ఎంపీ స్థానంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ప్రకటించే వరకు అభ్యర్థిని ప్రకటించకుండా దాచి పెట్టిన వైసీపీ ఇప్పుడు దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. ఎన్డీఏ అభ్యర్థి సీఎం రమేశ్ కు ధీటైన నేతను బరిలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. సామాజికవర్గం పరంగా సీఎం రమేశ్, వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ధీటైన వాడే. కానీ సీఎం రమేష్‌తో పోల్చుకుంటే ఆర్థికంగా, రాజకీయంగా చాలా బలహీనంగా ఉన్నట్లు వైసీపీ పెద్దలు అంచనాకు వచ్చినట్లు సమాచారం. దీంతో పలు విప్లవాత్మక మార్పులు చేపట్టేందుకు శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా కాపు లేదా గవర సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థులను దింపాలని వైసీపీ స్కెచ్ వేసింది. గవర సామాజికవర్గానికి చెందిన వారు మరెవరైనా ఉంటే బాగుంటుందని భావిస్తున్నారట. అనకాపల్లి అసెంబ్లీ స్థానంలో కూడా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన మలసాల భరత్ ఉండటంతో పార్టీకీ కాస్త ఊపు తెచ్చే స్థాయిలో ఎంపీ అభ్యర్థి ఉండాలని లెక్కలు వేస్తున్నారట. టీడీపీ కూడా మాడుగులలో ప్రస్తుతం అభ్యర్థిగా ఉన్న పైలా ప్రసాద్ ను మార్చి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని అక్కడ పెట్టాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బండారును మాడుగులలో ప్రస్తుత అభ్యర్థి ఈర్లె అనురాధ ఎదుర్కొనే స్థాయి లేనందున బూడిని అక్కడకి పంపి, అనకాపల్లి ఎంపీగా బలమైన అభ్యర్థిని పెడితే ఈ రెండు స్థానాల్లోనూ విజయావకాశాలు మెరగవుతాయని వైసీపీ అధిష్టానం ఖచ్చితమైన అంచనాలతో ఉందని తెలుస్తోంది.

# నేడే ఇంటర్ ఫలితాలు

## ఉత్కంఠలో విద్యార్థులు

విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ :ఇంటర్ ఫలితాలు శుక్రవారం వెలువడనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. మార్చి ఒకటో తేదీ నుంచి 25వ తేదీ వరకూ పరీక్షలు జరిగాయి. మెయిన్ పరీక్షలు 16వ తేదీతో ముగిసినా ఒకేషనల్ వంటి పరీక్షలన్నీ కలపి 25వ తేదీ వరకూ కొనసాగాయి. అయితే పరీక్షలు అయిన తర్వాత రికార్డు స్థాయిలో అంత త్వరగా ఫలితాలు ప్రకటించడం ఇదే తొలిసారని ఇంటర్ అధికారిక వర్గాలు చెబుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పేపర్ల వేల్యూయేషన్, మార్కుల కంప్యూటరీకరణ, ఫలితాలను వెల్లడించేందుకు దోహదపడినట్టు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లను కూడా ఇంటర్‌బోర్డు వెల్లడించింది. విశాఖ జిల్లాలో ఇంటర్ విద్యార్థులు 82845 మంది పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్ 40873 మంది, సెకండ్ ఇయర్ 41972 మంది ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# టీడీపీలో కొత్త తలనొప్పులు!

## పార్టీలో మొదలైన గుబులు-ఇండిపెండెంట్‌గా మీసాల గీత పోటీ!-విజయనగరంలో రసవత్తరంగా రాజకీయం

**గొర్లె సూరిబాబు**

**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ :**

విజయనగరం నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీకి కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విజయనగరం నియోజకవర్గం వర్గంలో తెలుగు దేశం పార్టీ తరపున 2014లో ఎమ్మెల్యే గా పోటీ చేసిమీసాల గీత గెలుపొందారు. అప్పటి నుంచి తెలుగు దేశం పార్టీలో మీసాల గీత కొనసాగుతూ వచ్చారు. 2019ఎన్నికల్లో విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్టు మీసాల గీత ఆశించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం టిక్కెట్ మీసాల గీత కు ఇవ్వకుండా పూసపాటి అదితి గజపతి రాజు కు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో పూసపాటి అదితి గజపతి రాజు ఓటమి పాలయ్యారు. 2019 నుంచి తెలుగు దేశం పార్టీలో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఎమ్మెల్యే టిక్కెట్ కోసం తీవ్రంగానే ప్రయత్నాలు చేశారు. తెలుగు దేశం పార్టీ నిర్వహించిన ఐ. వి. ఆర్. ఎస్ సర్వే లో మీసాల గీత పేరు వి నబడింది.ఓకానొక దశలో చీపురు పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. విజయనగరం ఎం. పి. అభ్యర్థి గా చేసిన ఐ. వి. ఆర్. ఎస్. సర్వే లో మీసాల గీత పేరు ఉంది. 2019లో విజయనగరం జిల్లా కేంద్రం లో మిగతా 2లవిజయనగరం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయం ను మీసాల గీత ప్రారంభించారు. అప్పటి నుంచి తెలుగు దేశం పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు.విజయనగరం నియోజకవర్గం లోని నేతలు పార్టీ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే



మీసాల గీత కు ఆహ్వానం వచ్చేవి కావు. తెలుగు దేశం పార్టీ లో ఎన్ని అవమానాలు జరిగిన మీసాల గీత పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహించే వారు.తెలుగు దేశం పార్టీ అధిష్టానం పెద్దలతో నిత్యం టచ్ లో ఉండేవారు. విజయనగరం ఎమ్మెల్యే గా పని చేసిన మీసాల గీత కు విజయనగరం పట్టణం, మండలంలో మంచి పట్టు ఉంది. నియోజకవర్గం లోని బలమైన తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళ కావడంతో లాభించే అవకాశాలు ఉన్నాయి. విజయనగరం మున్సిపల్ చైర్మన్ గా రెండు సార్లు చేశారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన మీసాల గీత సుమారు 28,000వేల ఓట్లను సాధించారు. దాదాపు గా పదేళ్ల పాటు తెలుగు దేశం పార్టీ లో పని చేసిన మీసాలగీత ఈ సారి జరగనున్న అసెంబ్లీ ఎన్నుకల్లో విజయనగరం నుంచి పోటీ చేయాలని గట్టిగా నిర్ణయించు కున్నట్లు సమాచారం. తన అనుచరులు, మిత్రులు,శ్రేయోభిలాషులతో సమావేశాలు ఏర్పాటు చేసి తన మనసులో ఉన్న అంతరంగాన్ని వివరించారు. దింతో విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దింతో విజయనగరం నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ లో గుబులు మొదలైంది. మీసాల గీత ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే ఏమి చేయాలో అన్న ఆలోచన లో తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. మీసాల గీత ఇండిపెండెంట్ గా విజయనగరం ఎమ్మెల్యే గా పోటీ చేస్తారా..? లేదా..? అన్నది తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే..!

# భారీ చోరీ సొత్తు స్వాధీనం

## 86 చోరీ కేసులలోని బంగారం, వెండి, బైకులు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరాలు వెల్లడించిన క్రైమ్ డీసీపీ వెంకటరత్నం

విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ :వివిధ చోరీ కేసులకు సంబంధించి బంగారం, వెండి, మోటార్ బైక్ లను భారీగా సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ డీసీపీ వెంకటరత్నం తెలిపారు. ఈ మేరకు గురువారం ఉదయం పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీటి వివరాలను ఆమె వెల్లడించారు. మార్చి నెలలో కమిషనరేట్ పరిధిలో 86 చోరీ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ చోరీల్లో రూ.70,66,680ల సొత్తు చోరికి గురైందని, వాటిలో 57 కేసులను ఛేదించి రూ. 37,77,950ల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. 450 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 99 గ్రాముల వెండి




వస్తువులు, 18 మోటార్ సైకిల్స్, రూ.11,34,000 నగదు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయని ఆమె వివరించారు. స్వాధీనం చేసుకున్నావన్ని మార్చి మిగతా 2లో

# లారీ బైక్ డీ ముగ్గురు మృతి

అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో గురువారం ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగంగా దూసుకు వస్తున్న లారీ బైక్ ని డీ కొట్టడంతో ఇద్దరు యువకులు లారీ చక్రాలు క్రింద నుంజునుంజు అయిపోయి అక్కడకక్కడే మృతి చెందారు. అనంత లోకాలకు వెళ్లిపోయారు. మరొక వ్యక్తి కొన ఊపిరితో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. స్థానికుల కథనం మేరకు వివరాలు మిగతా 2లో



# పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన

## విశాఖ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీమతి బొత్స ఝాన్సీలక్ష్మి



విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ :దేశమనే దేహానికి వెనుకబడిన వర్గాలే ప్రాణం రక్త నాళాలు అని చెప్పిన మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన జరుగుతుందని విశాఖ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీమతి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక లాసన్స్ బే కాలనీలోని వైసీపీ ఎంపీ పార్టీ కార్యాలయంలో మహాత్మ పూలే జయంతి వేడుకలు జరిగాయి. పూలే చిత్ర పటానికి పూల మిగతా 2లో

# ఆనంద్ కుమార్‌తోనే పశ్చిమంలో ఆనందం



విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ :వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారీ గురువారం ఉదయం 61వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధా, వార్డు అధ్యక్షులు జీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్కిఒక అవకాశం మిగతా 2లో

# రంజాన్ వేడుకలో పాల్గొన్న... ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

## ఈద్ ముబారక్ అంటూ పరస్పర అలింగనం



విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్ ముస్లింల అతి పెద్ద పండుగై న రంజాన్ వేడుకలో తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి భరత్, తెలుగుదేశం పార్టీ విశాఖ జల్లా అధ్యక్షులు బాబ్జితో కలసి పెద్రి వీధి, కోటవీధి, వన్ టౌన్ లో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస మిగతా 2లో

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 11మేజర్ న్యూస్ మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలను చేదించిన మహా మనిషి అని కొనియాడారు.ఆ మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయాలు కనుగుణంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వెనుకబడిన తరగతులకు వారికి అన్ని రకాల పదవులలో, ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల మిగతా 2లో

# జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు

## ఎంసీసీ అమలుకు చేపడుతున్న చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, ఏప్రిల్ 11 ః రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా బుధవారం విశాఖపట్టణం జిల్లాలో పర్యటించారు. రాజమండ్రి నుంచి రోడ్డు మార్గం ద్వారా జిల్లాకు చేరుకున్న ఆయన్ని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ అగనంపూడి వద్ద కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం పరిశీలకులు అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అక్కడ నుంచి మిగతా 2లో



# మీ గుమ్మం వద్దకే సంక్షేమం.. మీ ఇంటి వాకిటికే అభివృద్ధి

## - రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు- కసిమివలస, గేదెలవానిపేట గ్రామాలలో ప్రచారం- ఈ నెల 24న నామినేషన్ వేయనున్నాను- చంద్రబాబు బతుకంతా మోసమే - రాజధాని పేరుతో రైతులను నిండా ముంచారు

శ్రీకాకుళం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్:పౌరుల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలను తీసుకుని వచ్చాం అని, మీ ఇంటి వాకిటే అభివృద్ధి అన్నది కనిపిస్తూ ఉందని, ఇవాళ గ్రామాల రూపు రేఖలు మార్చేందుకు, ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలో అనూహ్య మార్పులు తీసుకుని వచ్చి వాటిని క్షేత్ర స్థాయిలో చేర్చేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని,పాలన సంబంధం అయిన సంస్కరణలన్నవి ఇప్పుడిప్పు డే సత్ ఫలితాలు ఇస్తున్నాయని..వీటిని మీరు అర్థం చేసుకుని, రానున్న ఎన్నికల్లో మరోసారి అధికారం ఇవ్వాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో కసిమివలస,గేదెలవానిపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకత్వంతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్య దేశంలో ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. ఆ రోజు మీరు ఇచ్చిన అధికారం కారణంగానే మేం ఇవాళ ఇన్ని మంచి కార్యక్రమాలు చేపట్టగలిగాం. మళ్లీ ఈ సారి వైఎస్ఆర్సీపీ తరఫునే శాసన సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఫ్యాన్ గుర్తు పై ఓటుమిగతా 2లో



# ప్రతి గడపకి వెళ్లి సంక్షేమం వివరించాలి



## ఎన్నికలను లైట్ తీసుకోవద్దు- ప్రజలను ఓటు ఆడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉంది-కూటమి ఆరోపణలను తిప్పికొట్టండి

## కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది- మంత్రి బొత్స, వైవి సుబ్బారెడ్డి

విజయనగరం బ్యూరో ఏప్రిల్ 11,మేజర్ న్యూస్:రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క వైసీపీ పార్టీకి మాత్రమే ఉంది అని మంత్రి బొత్స, వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం విజయనగరం లో జరిగిన ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో రెండు జిల్లాలుకి చెందిన మిగతా 2లో



# రంజాన్ వేడుకలలో పాల్గొన్న మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

మాడుగుల, ఏప్రిల్, 11. మాడుగుల మసీదులో రంజాన్ వేడుకలను ఘనంగా జరిగాయి, భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ పాల్గొని అల్లా దయవల్ల అందరికి మంచి జరగాలని, అల్లా దీవెనలు వైసిపి ప్రభుత్వం పైన ఎల్లవేళలా ఉంటాయని ఆమె తెలిపారు. చిన్న, పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆమె వెంట వైసిపి జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి అహ్మద్ ఉన్నిసా, మాజీ ఎంపిపి రమధర్మజా, బి.శ్రీనివాస్ , సర్పంచ్ కళావతి తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్

(మొదటి పేజీ తరువాయి)

మసీదు, రేసపువానిపాలెంలోని మసీదు, గాజువాక, ముస్లిం తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, మద్దిలపాలెం. తదితర ప్రాంతాల్లోని మసీదులను అందంగా అలంకరించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు పార్టీల నేతలు మసీదులను సందర్శించి ప్రార్ధనలు చేశారు..

## భారీ చోరీ సొత్తు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

నెలలో చోరీకి గురైనవని, వీటిలో రూ. కోటి 12 లక్షల 20 వేలు విలువ చేసే 748 మొబైల్ ఫోన్లు ఉన్నట్టు తెలియజేశారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టామని, క్రైమ్ షీట్ హోల్డర్స్ 748 మందిని బైండోవర్ చేశామన్నారు. సమావేశంలో సిసిఎస్ ఏసిపి వెంకట్రావు, ట్రాఫిక్ ఏ డి సి పి ఆర్ శ్రీనివాసరావు, జోన్ -2 ట్రాఫిక్ ఏసిపి రాజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన

(మొదటి పేజీ తరువాయి)

మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అనాచారాలు ఎక్కువగా వున్న కాలంలో పూలే సాంప్రదాయ సమాజపు పెడ ధోరణులను ఆయన నిరసించారన్నారు. పూలే ప్రభావితం కాని రాజకీయ నాయకులు దేశంలో ఎవరూ ఉండరని ఆమె అన్నారు. అందులో

## ఆనంద్ కుమార్‌తోనే పశ్చిమంలో ఆనందం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు . ఆనంద్ ఎమ్మెల్యే గా గెలిపి స్తే పశ్చిమ నియోజకవర్గం ఆనందమయంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న... ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)

దీక్షలను ముగించి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ ముబారక్ అంటూ పలువురు ముస్లిం సోదరులను వంశీ ఆలింగనం చేసుకున్నారు. ముస్లిం సోదరులు సంప్రదాయ నూతన దుస్తులు ధరించి, ఈద్ ముబారక్ అంటూ పరస్పరం ఆ లింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గఫూర్(లడ్డుబాయ్ ), హనీఫ్, చిన్న రెహమాన్ , జఫరుల్ల , దానేశ్, తాతారావు, రాజు, శ్రీను పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

వెంకటరావు ,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, రెయ్యి వెంకటరమణ, జోగి నాయుడు, మరియు వార్డ్ అధ్యక్షులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు

(మొదటి పేజీ తరువాయి)

గాజువాక ఆర్.వో. కార్యాలయానికి చేరుకొని అక్కడ పరిస్థితిని గమనించారు. కంట్రోల్ రూంను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగితెలుసుకున్నారు. తనిఖీ కేంద్రం, గాజువాక పరిధిలో తీసుకున్న చర్యలు, అధికారుల నియామకం గురించి జిల్లా కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. అనంతరం పరిశీలకులు జిల్లా కలెక్టరేట్ కు చేరుకోగా అక్కడ ఆయనకు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ క్రమంలో పరిశీలకులు కలెక్టరేట్ కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన వివిధ కంట్రోల్ రూమ్ లను, అనుమతి జారీ కేంద్రాలను తనిఖీ చేశారు. సింగిల్ విండో డెస్కు, మీడియా మానటరింగ్ సెంటర్, సోషల్ మీడియా సెంటర్, 24I7 కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ, ఎక్స్‌పెండీచర్ తదితర కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. పలు అంశాలపై జిల్లా కలెక్టర్ పరిశీలకులకు క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ర్యాండమైజేషన్, ఫిర్యాదుల నమోదు, తీసుకున్న చర్యలు ఇతర అంశాల గురించి చెప్పారు. జిల్లాలో చేపడుతున్న చర్యలపై సాధారణ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట ఎంసీసీ జిల్లా నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, కమాండ్ కంట్రోల్ రూం నోడల్ అధికారి, ఇతర నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు

ఇలా ఉన్నాయి .. అచ్యుతాపురం మండల దుప్పితూరు. గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఈ ఘోరమైన సంఘటనతో దుప్పితూరు గ్రామంలో విషాదం నెలకొంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## చిలకపేట నుండి వైసీపీలో చేరికలు



విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్:39 వ వార్డు చిలకపేటకు చెందిన 50 మంది యువకులు స్థానిక మహిళలు వైసిపిలో చేరారు. ఆసీలమెట్ట దక్షిణ నియోజకవర్గం కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో వైసీపీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు వాసుపల్లికి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్థానికులకు 35 మందికి ప్రభుత్వ గృహాలు అందించారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గణేష్ కుమార్ రుణం తీర్చుకుంటామని తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో పి మంగమ్మ, వెంకట నరసింహమూర్తి, రాములమ్మ గంగమ్మ, ఎల్లాజీ, శివ, కళ్యాణ్ బాలు, రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకి వెళ్లి సంక్షేమం వివరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు , రెండు జిల్లాలు అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నరు. ఈ సందర్భంగా వీరికి మంత్రి బొత్స సత్యనారాయణ, వైవి సుబ్బారెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు , బలహీన వర్గాలు కి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం అవసరం అని, జగన్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడితే మళ్ళీ మన గౌరవం నిలిబెట్టుకుంటాం అని గుర్తుంచుకోవాలి అని,చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న వాటిని పక్కన పెట్టి పనిచేయండి హితవు పలికారు. మీకు ఇవ్వాల్సిన గౌరవం, పదవులు మీకు వచ్చే ఐదు ఏళ్ళు లో ఇస్తాం అని హామీ ఇచ్చారు. మీరు కష్టపడితేనే మళ్ళీ మనం అధికారంలోకి వస్తాం అని, మన మీద వచ్చే వ్యతిరేక వార్తలు, ప్రచారాలును తిప్పికొట్టాలి అని తెలిపారు. ఈ రోజున మీడియా కన్న , సోషల్ మీడియా పవర్ ఫుల్ గా ఉంది అని, సోషల్ మీడియా ద్వారా మన ప్రచారం పెంచండి అని తెలిపారు. రాష్ట్రంలో పేదరిక నిర్మలున ఐదు ఏళ్లలో గణనీయంగా తగ్గింది అని, వ్యవసాయం కూడా అభివృద్ధి బాటలో ఉంది అని, అన్ని వ్యవస్థల్లో సమూల మార్పులు చేసి ఇతర రాష్ట్రాలును వెనక్కి నెట్టి ముందు వరుసలోకి వచ్చాము అని తెలియజేశారు. చంద్రబాబు హయం లో కూటమి దోపిడీ , దౌర్జన్యలు కూటమి అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కి చెప్పుకోవడానికి ఏమిలేక బురద జల్లుతున్నారు అని విమర్శించారు. ఆయనలాగా జగన్ పేజీలు పేజీలు మేనిఫెస్టో హామీలు ఇవ్వలేరు అని, ఇచ్చిన మాటను, హామీని నెలబెట్టుకొని ఓటు అడుగుతున్న ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన హయం లో ఏ రోజు అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు అని విమర్శించారు. మాయ మాటలు చెప్పే చంద్రబాబును ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు అని తెలిపారు. మన పార్టీలో అసమ్మతితో ఉన్న నాయకులను పట్టించుకోకండి అని, వారు వెళ్లిపోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమి లేదు అని, జగన్ నాయకులను నమ్ముకోలేదు అని ప్రజలను నమ్ముకున్నాడు అని గుర్తుచేశారు. ప్రజల్లో ఆయనకి ఉన్న అభిమానం ఎవరు చేరపలేనిది అని, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అవుతారు అనేది 100 శాతం నిజం అని జోస్యం చెప్పారు. అలా అని నాయకులు, కార్యకర్తలు అతి విశ్వాసంకి పోకుండా కష్టపడాలి అని తెలిపారు. బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరిచంద్రబాబు చెప్పిన స్క్రిప్ట్ ప్రకారం ఐ. ఏ.ఎస్., ఐ. పి.ఎస్.లు మీద లెటర్స్ రాస్తున్నరు అని, వాళ్ళని తీసేసి హెరిటేజ్ సంస్థ మేనేజర్లును పెట్టి ఎలక్షన్ చేయాలా అని ఎద్దేవా చేశారు. మంచి, చెడు ఏది ఆలోచించకుండా బురద జల్లుతున్నారు అని, మన నాయకులు ఎవరు కూడా ఇవ్వేమి పట్టించుకోకుండా ఎలక్షన్ లోకి వెళ్లి కష్టపడి పార్టీకి విజయం చేకూర్చాలని తెలిపారు. అనంతరం వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బరెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో 175 నియోజకవర్గాలు, 25 ఎంపీలు కచ్చితంగా గెలిచే విధంగా కృషి చేయాలి అని తెలిపారు. రానున్న 10 రోజుల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లా లో జరిగే సిద్ధం సభల్లో ముఖ్యమంత్రి హాజరుకానున్నారు అని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం చేశాం కాబట్టే ఓటు అడిగే హక్కు ఉంది అని, రానున్న 30 రోజుల్లో ప్రతి ఇంటికి వెళ్లి మన ప్రభుత్వం కి ఓటు వెయ్యాలి అని అడగాలి అని దిశా నిర్దేశం చేశారు. వలంట్రీలు, పెన్షన్లుదారులు మీద కూటమి దాడి చేస్తున్నారు అని, వాళ్ళు ఓట్లు జగన్మోహన్ రెడ్డి కి పడకుండా ఉండేందుకు కుట్ర పన్నుతున్నారు అని విమర్శించారు. మన ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి అని, ప్రతి ఇంటికి వెళ్లి కూటమి కుట్రలు గురుంచి వివరించాలి అని తెలిపారు. మనం కష్టపడి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలి అని, పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలి అని, పోస్టల్ బ్యాలెట్ ఓటర్లును గుర్తించి మన పార్టీకి ఓటు వేసేలా చూడండి అని తెలిపారు. సచివాలయం వారిగా బాధ్యత తీసుకొని పనిచేయలి అని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చాలా కీలకం కబ్బట్టి ప్రేత్యక దృష్టి పెట్టలి అని తెలియజేసారు. యువత ఓట్లు కీలకం కాబట్టి వారితో ఎక్కువ సమావేశలు నిర్వహించలి అని, మీడియా లో వస్తున్న కథనాలు తిప్పికొట్టలి అని తెలిపారు. మీడియా కథనాలు నమ్మే పరిస్థితి ఉంది కాబట్టి వాటిని నమ్మకుండా కృషి చేయలి అని వివరించారు. ఏ వర్గం కి ఏమి చేశాం అనేది వివరించాలి అని, మనం చేసిన అభివృద్ధి చెపితేనే మనకి ఓట్లు వస్తాయి అనే విషయం గుర్తుపెట్టుకోవాలి అని తెలిపారు. మనం నిర్లక్ష్యంగా ఉంటే నష్టపోయే అవకాశం ఉంది అని, ప్రతి ఒక్కరు కష్టపడితేనె మనం మళ్ళీ గౌరవం పొందుతాం అని తెలిపారు

# మీ గుమ్మం వద్దకే సంక్షేమం.. మీ ఇంటి వాకిటికే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వేసి అఖండ మెజార్టీ ఇవ్వండి అని కోరారుకసిమివలస గ్రామంతో నాకు సన్నిహిత సంబంధం ఉంది. గ్రామంలో ఉండే రహదారులన్నీ ఆనాడు రోడ్లు,భవనాల శాఖ మంత్రిగాఉన్నపుడే వేయించాను. ఇవాళ గ్రామాల్లో ఉన్నవాళ్లందరూ సొంత ఇళ్లు కలిగి అన్నారు అంటే అందుకు కారణం ఆనాడు వైఎస్ఆర్. నేడు జగన్ అని ఘంటాపథంగా చెప్పగలను. కుటుంబాలు అన్నీ ఆనందంగా ఉన్నాయి అంటే ఈ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలే. అంతకు ముందున్న టీడీపి ప్రభుత్వానికీ,వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికీ ఉన్న తేడా గమనించాలి. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నాం. ఒక్క మాట అయిన నిలబెట్టుకున్న చరిత్ర చంద్రబాబుకు ఉందా ? అని ప్రశ్నిస్తున్నానుమహిళా సంఘాలనూ,రైతులనూ మోసం చేశారు చంద్రబాబు. రుణమాఫీ చేస్తానని చెప్పి నిలువునా ముంచారు చంద్రబాబు. నాడు 20 లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు చంద్రబాబు. రాజధాని పేరుతో దోపిడీకి తెర లేపి,స్వ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారాయన. ఇందుకు భిన్నంగా నడిచిన ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం. వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నేతృత్వాన నడిచిన ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మనందరి ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకున్న ప్రభుత్వం. పేదవారి కన్నీరు తుడిచేందుకే వచ్చింది ప్రభుత్వం. వలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు మీ గుమ్మాల వద్దకే తీసుకు వచ్చాం. అలానే పాలనను మరింత స్థానికం చేశాం. ఆరోజు చంద్రబాబు తన బినామీ సంస్థతో వేయించిన పిటిషన్ల వల్లే పెన్షన్లు ఆగాయి. 40 మంది నిస్సహాయుల చావుకు కారణం అయ్యారు. ప్రభుత్వమే పేదల ఉన్నతికి కారణం అవుతుంది. అందుకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం.. ఓ తార్కాణం. సినిమా యాక్టర్ పవన్ కల్యాణ్ అయినా చంద్రబాబు అయినా పక్క రాష్ట్రంలో ఉంటూ ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారు. రేపటి వేళ వీళ్లెవ్వరూ ప్రజలకు దొరకరు. మీరు ఇవన్నీ గమనించాలి. గుర్తించాలి. ఈ నెల 24న నామినేషన్ వెయ్యనున్నాను. వైఎస్సార్సీపీ వర్థిల్లాలి..అని మంత్రి ధర్మాన నినాదించారు. స్థానిక నాయకులు సాధు కామేశ్వరరావు, సాధు మురళీ, పసగాడ అప్పలరాజు, గుజ్జల కృష్ణ, అల్లాడ ఏర్రయ్య, గొందు బారికుడు, ఇతర వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు %ాఅవ ఘ్ఎష్ట్ర-

## అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం టౌన్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్:

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కొనియాడారు. ఈరోజు జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఆయన నిలువెత్తు విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, నగర మేయర్ విజయలక్ష్మి, బీసీ సంఘం నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామన్నారు. బీసీల అభ్యున్నతికి ఆయన చేసిన ఎనలేని కృషి మరువలేనిదన్నారు. అనగారిన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లేందుకు, సమసమాజ స్థాపనకు అలుపెరగని పోరాటం చేసిన మహావ్యక్తని అభివర్ణించారు. మహిళలు కూడా చదువుకోవాలన్న ఉద్దేశంతో తన భార్య జ్యోతిబాపూలేను విద్యావంతురాలుగా తీర్చిదిద్ది దేశంలోనే తొలి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని అన్నారు. అందుకే 2019లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి జయహో బీసీ అన్న నినాదంతో బీసీ వర్గాలను ఆదుకునే ప్రయత్నం చేశారన్నారు. ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటిలో ప్రత్యేక స్థానాలను కల్పించారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలు బీసీలకే కేటాయించారని అన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పక్కనే జ్యోతిబాయ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతమంతా ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దామని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయాలు అనుసరణీయమని అన్నారు. బీసీల అభ్యున్నతిని కాంక్షించి ఆయన చేసిన పోరాట ఫలితమే ఈనాడు బీసీలుగా అనేక పదవులు రిజర్వేషన్లు సాధించగలుగుతున్నామని అన్నారు. వెనుకబడిన వర్గాల హృదయాలలో చరగని ముద్రగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నడిపేన శ్రీనివాసరావు, బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి,గదుల సత్యలత, కెల్ల త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీలోకి కోరుకొండ జగదీష్

### కండువా వేసి ఆహ్వానించిన ఎంపి అభ్యర్థి సీఎం రమేష్.



అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కోరుకొండ జగదీష్ గురువారం బీజేపీలోకి చేరారు. పట్టణంలోని పూడిమడక రోడ్డులోని రామాలయం వద్ద బీజేపీ అనకాపల్లి ఇన్చార్జి ధ్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 150 మంది మిత్రులు, స్నేహితులతో బైకులపై భారీగా ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ కార్యాలయానికి చేరుకున్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పార్టీ కండువా వేసి జగదీష్ తోపాటు జగదీష్ మిత్రులు సుమారు 25 మందిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సురేష్, పల్లి శ్రీనివాస్, బోండా చిరంజీవి, లక్కోజు జేజేశ్వరరావు, గ్రంధి జగదీష్, మళ్ల పృథ్వీ, బొమ్మిషెట్టి సతీష్, మళ్ల భోగలింగ స్వామి, కర్రి సత్తిబాబు, కోడూరు హరీష్, పిల్లా నవీన్, పొలిమేర సతీష్, వారధి రాజు, ముప్పరాజు కళ్యాణ్ చౌదరి, మళ్ల పూర్ణ, మళ్ల శ్రీనివాస్, సంధపర్తి వర ప్రసాద్, రామశివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీలోకి కోరుకొండ జగదీష్

### కండువా వేసి ఆహ్వానించిన ఎంపి అభ్యర్థి సీఎం రమేష్.

అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కోరుకొండ జగదీష్ గురువారం బీజేపీలోకి చేరారు. పట్టణంలోని పూడిమడక రోడ్డులోని రామాలయం వద్ద బీజేపీ అనకాపల్లి ఇన్చార్జి ధ్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 150 మంది మిత్రులు, స్నేహితులతో బైకులపై భారీగా ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ కార్యాలయానికి చేరుకున్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పార్టీ కండువా వేసి జగదీష్ తోపాటు జగదీష్ మిత్రులు సుమారు 25 మందిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సురేష్, పల్లి శ్రీనివాస్, బోండా చిరంజీవి, లక్కోజు జేజేశ్వరరావు, గ్రంధి జగదీష్, మళ్ల పృథ్వీ, బొమ్మిషెట్టి సతీష్, మళ్ల భోగలింగ స్వామి, కర్రి సత్తిబాబు, కోడూరు హరీష్, పిల్లా నవీన్, పొలిమేర సతీష్, వారధి రాజు, ముప్పరాజు కళ్యాణ్ చౌదరి, మళ్ల పూర్ణ, మళ్ల శ్రీనివాస్, సంధపర్తి వర ప్రసాద్, రామశివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


## పి.హెచ్.సి సందర్శించిన హెచ్.ఆర్ ఎఫ్ బృందం



గరివిడి ,ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ : గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (హెచ్ఆర్ఎఫ్) బృందం గురువారం సందర్శించింది. హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షురాలు సిరువూరి లక్ష్మీ వర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు భోగాపురపు శ్రీదేవి, తదితర హెచ్ ఆర్ ఎఫ్ బృందం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ విభాగాల ద్వారా అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్ పరీక్షల విభాగం, ప్రసూతి సేవలు విభాగాన్ని, ఓపి విభాగాన్ని, సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు మానాపురం హరీష్ కుమార్, విజయనగరం జిల్లా అధ్యక్షుడు వైవి రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు బి పోలీస్, చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బూర సూర్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు లక్ష్మీ వర్మ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కోవిడ్ బాధితులకు ఇక్కడి వైద్యసిబ్బంది వైద్య సేవలు అందించి ఎందరో ప్రాణాలు కాపాడారని అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతో రాష్ట్రాభివృద్ధి.. పార్టీ అభ్యర్థులు.

- కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల హామీలు
- వైసిపి, టిడిపి లో ఏది గెలిచినా కమలానికి మేలు
- కాంగ్రెస్ గెలిస్తేనే రాష్ట్రానికి అన్ని విధాలుగా మేలు

### మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకురాలు అల్లు భానుమతి



విశాఖపట్నం, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్:కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో ప్రకటించిన గ్యారెంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం రానుందని విశాఖ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పులుసు సత్యారెడ్డి తెలిపారు. విశాఖలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గొంపా గోవిందరాజు ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంట్ అభ్యర్థి పులుసు సత్యనారాయణ రెడ్డి, విశాఖ తూర్పు నియోజక వర్గ అభ్యర్థి గుత్తుల శ్రీనివాసరావు, దక్షిణ నియోజక వర్గ అభ్యర్థి వాసుపల్లి సంతోష్, గాజువాక అభ్యర్థి లక్కరాజు రామారావు, బీమిలి నియోజకవర్గ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మరాజు లతో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు . మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పులుసు సత్యారెడ్డి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేసిన అధిష్టానానికి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తనను ఎంపీ గా గెలిపిస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ కాకుండా అడ్డుకుంటానన్నారు. పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వే జోన్ తదితర అంశాలపై పోరాటం చేస్తానన్నారు. విశాఖ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. విశాఖ తూర్పు నియోజక వర్గ అభ్యర్థి గుత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గంలో కేవలం రెండు సామాజికవర్గాలు మాత్రమే ఉన్నట్లు ప్రధాన రాజకీయ పార్టీలు భావిస్తున్నాయన్నారు. టీడీపీ, వైస్సార్ సీపీ ల్లో దేనికి ఓటు వేసినా బిజెపికి గుర్తుకు ఓటేసినట్లేనన్నారు. బలహీన వర్గానికి చెందిన తనను గెలిపిస్తే హనుమంతవాక దగ్గర తక్షణమే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. బిసి వర్గానికి చెందిన తాను వెనుకబడిన తరగతుల వారికి సంపూర్ణ న్యాయం చేస్తానని చెప్పారు. అభివృద్ధికి మారుపేరైన తూర్పు నియోజక వర్గంలో పేరుకుపోయిన దీర్ఘకాల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని గుత్తుల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ొ సీనియర్ నాయకుడు కొయ్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ డెబ్బైఐదేళ్ళ కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారన్నారు. సిబిఐ,ఈడీ లను ప్రక్కన పెట్టుకుని బీజేపీ సాగిస్తున్న అరాచక పాలన అంతమొందించడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటీకరణపై సత్యాగ్రహం పేరుతో సినిమా నిర్మించిన పోరాటయోధుడు సత్యారెడ్డిని విశాఖ పార్లమెంట్ కు పంపితే విశాఖ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అభ్యర్థులందరం స్థానికులేనని, నిత్యం ప్రజలతో మమేకమైన నాయకులని, ఓటర్లు విజ్ఞతతో అలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ొదక్షిణ నియోజక వర్గ అభ్యర్థి వాసుపల్లి సంతోష్ మాట్లాడుతూ దక్షిణ నియోజక వర్గంలో పదేళ్లుగా ఎమ్మెల్యే పనిచేసిన వాసుపల్లి గణేష్ కుమార్ వల్ల మత్స్యకారులకు ఒరిగిందేమి లేదన్నారు. తన ఆస్తులను కాపాడుకోవడానికే వైస్సార్ సీపీ లో చేరి ప్రజలను మోసగించిన వాసుపల్లిని ఇంటికి పంపడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇతర ప్రాంతం నుంచి దిగుమతైన వంశీ ని ప్రజలు నమ్మరన్నారు. రంగా బిల్లా లవంటి వంశీ ,గణేష్ కుమార్ లకు తగిన బుద్ధి చెప్పాలని సంతోష్ పిలుపునిచ్చారు. సాధారణ మత్యకార కుటుంబానికి చెందిన తాను దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్సుమెంట్ తో తాను విద్యనభ్యసించానని స్థానికుడినైనా తనను గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రధానమైన కాలుష్య సమస్యపై పోరాడతానని,మత్స్య కారులకు అండగా నిలుస్తానని తెలిపారు. గాజువాక అభ్యర్థి లక్కరాజు రామారావు మాట్లాడుతూ గత ఇరవైఏళ్లుగా యువజన కాంగ్రెస్ నాయకునిగా పనిచేసిన తనకు అధిష్టానం గుర్తించి టికెట్ కేటాయించడం గర్వకారణంగా ఉందన్నారు. స్థానికుడిగా ఉక్కు నిర్వాసిత ఉద్యమాల్లో ఎన్నో పోరాటాలు చేసిన తనను గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ, గంగవరం పోర్టు, హౌస్ కమిటీ సమస్యలపై పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. బీమిలి నియోజకవర్గ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మరాజు మాట్లాడుతూ టీడీపీ,వైస్సార్ సీపీ లు స్థానికులను కాదని వలస నాయకులకు టికెట్ లు కేటాయించారని, స్థానికుడిగా అన్ని సమస్యలపై అవగాహన కలిగిన తనను గెలిపిస్తే నియోజక అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి టికెట్ కేటాయించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో మార్పు కనిపిస్తోందని కాంగ్రెస్ గెలుపు ఖాయమని వర్మరాజు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గంప గోవిందరాజులు అధ్యకతన జరిగిన సమావేశం లో సీనియర్ నాయకులు కమలాకర్, కాకినాడ చినబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అవంతి వెంటనే మేము



భీమునిపట్నం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్:భీమిలి నియోజకవర్గం లో వైసీపీ పార్టీ నీ ఎవ్వరు వీడిన సరే గొల్లల తాళ్లవలస గోలగానివారి కల్లలు గోలగాని సన్యాసిరావు ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలు ఎప్పటికి వైసీపీ పార్టీ అవంతి నీ వెంటనే ఉంటానన్నారు. ఈ సందర్భంగా భీమిలి వైసీపీ పార్టీ కార్యక్రమం అవంతిని తాళ్లవలస వైసీపీ నాయకులు, ప్రజలు భరోసా ఇచ్చారు.అనంతరం సన్యాసి రావు మాట్లాడుతూ తాళ్లవలస ఉప సర్పంచ్ బుజ్జి రాజు వైసీపీ పార్టీ నుంచి నెంబర్ గా ఉప సర్పంచ్ పదవులు అనుభవించి తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశారని విమర్శించారు. ఒకరిద్దరూ పార్టీ వీడనంత మాత్రాన వైసిపి పార్టీ బలహీనత చెందదని, మేమే అవంతి గెలిపిస్తాం అన్నారు. భీమిలి వైసీపీ పార్టీ ఎమ్మెల్యే గా అవంతి అత్యధిక మెజారిటీతో ప్రజలే గెలిపిస్తారనీ తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన గెలుపు తథ్యమని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గోలగాని సన్యాసి రావు, గోలగాని రాజు ఎక్స ఎంపీటీసీ, పాసి అప్పల నారాయసయ్య, 6వ వార్డు నెంబర్ గోలగాని.నాగమణి, పల్లబుజ్జి, గోలగాని హేమలయ్య, బొబ్బిలి మురళి, బి గోలగాని శ్రీను, జి.అప్పలనారాయణ, రాధాకృష్ణ అధ్యక్షుడు పల్ల లక్ష్మణ, పాసి రమణ,గోలగాని, గోవిందా, జి.ఆది బాబు తాళ్లవలస వైసీపీ నాయకులు,మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములు



గరుగుబిల్లి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమా లు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించారు. అదే విధముగా ఈహోమములు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీని వాసరావు శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హోమములను నిర్వహిం చడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహోమంలో కార్యక్ర మంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు.

## వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా.



పాయకరావుపేట ఏప్రిల్ 11 మేజర్ న్యూస్.పాయకరావుపేట సచివాలయం 3 పరిధిలో గల 18 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో కే. స్వప్నకు అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిస్వార్థంగా పనిచేసామని ఈ సందర్భంగా వాలంటీర్లు తెలిపారు.రాజీనామా చేసిన తాము ఎన్నికల ప్రచారంలో పాల్గొని మరలా వై.యస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## దళాయివలసలో శ్రీరామ మాలధార ణదీక్ష



గరుగుబిల్లి ,ఏప్రిల్ 11 ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని దళాయివలస గ్రామంలో శ్రీ రామభజన మండలి సభ్యులు శ్రీరామ మాలధారణ దీక్షను చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయంలో వారం రోజు లు పాటు పలు పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఉగాది నుండి శ్రీరామనవమి వరకు వారం రోజులు పాటు దీక్ష చేపట్ట డ%శీ% జరుగుతుందని శ్రీ రామభజన మండలి సభ్యులు గులిపల్లి చినతిరు౯తిరావు తెలి పారు. అదేవిధంగా రామాలయంలో ప్రతిరోజు ఉదయము, రాత్రి, పూజా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు భజనలను చేయడం జరుగు తుంద న్నారు. శ్రీరామనవమి అనంత రం శ్రీరామ మాలధారణ దీక్షను విర మించ ని చినతిరుపతిరా వు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గులిపల్లి భాస్కం౯రావు , సీర నారా యణరావు, నరసింహులు, శ్రీరాము లునాయుడు, భరత్ నాయుడు బుచ్చియ్య, రేగయ్య , గులిపల్లి హిమాలయ, శ్రీరామభక్తులు పాల్గొ న్నారు

## అభివృద్ధి దేశం పార్టీ సాధ్యం..?

### టిడిపి నాయకుడు దుర్యోధన..!

మందస ఏప్రిల్.11 మేజర్ న్యూస్ ::: ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకీ సాధ్యమవుతుందని. తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు. భావన దుర్యోధన. అన్నారు గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే 50 ఏళ్లు దాటిన బీసీలకు నెలకు రూ.4,000/-లు పెన్షన్ అందజేస్తామన్నారు. రాష్ట్రంలో సుస్థిరపాలన, అభివృద్ధి, సంక్షేమం. చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబును మళ్లీ సి.ఎం. చేయాల్సిన అవసరం మనందరికీ ఉందని అన్నారు.

# భీమిలి కాంగ్రెస్ అభ్యర్థి హాసిని వర్మ



భీమునిపట్నం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ : భీమిలి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎట్టకేలకు హాసిని గ్రూప్ సంస్థల ఛైర్మన్ అడ్డాల వెంకట వర్మరాజు(42)ను ఆపార్టీ అధిష్టానం ప్రకటించింది. తగరపువలస సమీపములో రాజుల తాళ్లవలసలో నివసిస్తున్న వర్మ ఎంబీఏ ఎల్ఎల్బీ ఇతర కోర్సులు చేసిన పట్టభద్రుడు కొన్నేళ్లుగా వైస్సార్సీపీ తరపున రాజకీయాల్లో ఉంటున్నారు. ఇటీవల ఆయన పార్టీ లో వుండే స్థానికుల పద్ధతులు నచ్చక ఆ పార్టీ వీడి కాంగ్రెస్ లో పి సి సి సభ్యురాలు షర్మిల వద్ద చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి అభ్యర్థిగా తన పేరు ప్రకటించినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు. తనకు సహకరించ్చిన యువ నాయకులు రాహుల్ గాంధీ కి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి కేసి వేణుగోపాల్ కి, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి కి , గిడుగు రుద్రరాజుకి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, వార్ రూమ్ ఇన్చార్జ్ వేగి వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంప గోవిందు గారికి, యూత్ కాంగ్రెస్ రామారావు కి, సీనియర్ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి కి మరియు సీనియర్ నాయకులు అందరికీ నా యొక్క ధన్యవాదాలు. అలాగే నేను పార్టీలో ఈ మధ్యనే చేరినప్పటికీ నాకు సహకరించిన మా భీమిలి నియోజకవర్గ సీనియర్ నాయకులు అయినటువంటి కదిరి జగన్నాథం గాదం మహేష్ పల్ల వెంకటరావు కి, పడాల వెంకట రమణ కి మరియు నాతో పాటు అసెంబ్లీ అభ్యర్థులుగా అప్లై చేసిన ప్రతి సీనియర్ నాయకులు అందరికీ నా యొక్క ధన్యవాదాలు. నాకు ఈ అవకాశం వచ్చినందుకు మీ అందరికి ముందుగా కృతజ్ఞతలు తెలియపరుస్తూ నేను పార్టీ కోసం అహర్నిశలు నా శాయ శక్తులా కష్టపడతానని హృదయపూర్వకంగా తెలియపరుస్తూ మీ అందరి సహకారంతో ముందుకు సాగుతూ పార్టీ గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా పని చేద్దామని దానికోసం మీ వంతు సహాయ సహకారాలు నాకు అందించాల్సిందిగా సవినయంగా కోరుకుంటూ, మీ అందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియపరుస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ పెద్దలకి, సీనియర్ నాయకులకి, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాని హాసిని వర్మ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని భీమిలిలో గెలిపించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానన్నారు.

# దేశం పార్టీ ప్రచారం జోరు..?

### వైసీపీ నాయకులు తో మంతనాలు..!!

మందస ఏప్రిల్ 11 మేజర్ న్యూస్::: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం గతంలో తెలుగుదేశం పార్టీ కంచుకోట ఉండేది కానీ కొన్ని కారణాలు వల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యువత చేరేరు వైసీపీ చేసిన అభివృద్ధి ..? కానీ ఈ మధ్య మండలం తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నట్టు సమాచారంమ. మందస మండల పరిధిలో సొండిపూడి పంచాయతీ బాలాజీ పురం, సొండిపూడి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం. సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష, శ్రీకాకుళం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుని గెల్పించాలని ప్రచారం నాయకులు శ్రీకారం ఈ కార్యక్రమంలో దాసరి తాతారావు,మామిడి తాతారావు,కుప్పిలి వెంకటరావు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్, తలగాన రాజశేఖర్,బదకల వెంకటరావు,పందిరి శ్రీను, అడ్డి ఉమాపతి, అడ్డీ ఈశ్వరరావు సొండిపూడి పంచాయతీ నుంచి నారాయణ,యానాది వాసుదేవు,అవుగాన ఈశ్వర రావు,చింతాడ లక్ష్మీనారాయణ, మిస్క గణపతి, అల్లుమల నారాయణ,ఎలుమల లక్ష్మణరావు,ఎలుమల సత్యం,



కోనరి సింహాద్రి,మిస్క గణపతి, మద్ది సత్యం, మిస్క మోహనరావు, గువ్వాడ లక్ష్మి నారాయణ, గుడియా శ్రీను, తలగాన మహేష్, తలగాన దామోదర్, కడంబాల జగన్నాథం, మామిడి కళ్యాణ్, బాబురావు, మద్ది సురేష్, కొండపల్లి నారాయణ తదితరులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయి

### - ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు



దేవరాపల్లి, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఉమ్మడి కూటమి మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో గురువారం తెలుగుదేశం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు, అనకాపల్లి అభ్యర్థి సి.ఎం.రమేష్ సోదరులు సి.ఎం.సురేస్ ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు ఇద్దరిని భారీ మెజారిటీతో గెలిపించడానికి సమావేశంలో చర్చించారు. వైసీపీ ఓటమే లక్ష్యంగా టీడీపీ విజయమే ధ్యేయంగా అలుపెరగకుండా పని చేస్తామని దేవరాపల్లి మండలంలో 27 పంచాయతీలకు చెందిన పార్టీ శ్రేణులు తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సి.ఎం.రమేస్ ని, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావుని మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ కి కమలంపువ్వు గుర్తుపై, తనకు “సైకిల్”గుర్తుపై ఓట్లు వేసేలా ఓటర్లకు అవగాహన కలిపించాలని యూనిట్,బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు,అభిమానులను కోరారు.అంతకు ముందు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి ప్రసాదరావు ,సురేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ పోతల పాత్రుని నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కర్రి నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, బండారు రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ గుళ్ళుపల్లి అర్జున్ రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లి దేవుళ్ళు, పెద్దాడ వెంకటరమణ, కొమర బాబూరావు, లెక్కల సత్యనారాయణ, పోడెల బుజ్జి, ఎంపీటీసీ రెడ్డి బలరాం, బొడ్డు జగదీశ్వరరావు, పెనగంటి సింహాచలంనాయుడు, కిల్లి గోవింద, కడిమి నాగేశ్వరావు, చింతా సాంబమూర్తి, దళిత సేన, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటరావు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నెక్కల్ల నాగమణి పాల్గొన్నారు

# చట్టసభలకు సిపిఎం అభ్యర్థులను పంపండి

### మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు.

డుంబ్రిగుడ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్:- గిరిజనుల పక్షాన మాట్లాడే సిపిఎం అభ్యర్థులను చట్టసభలకు పంపాలని స్థానిక ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు పిలుపునిచ్చారు. మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో గురువారం ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని గిరిజనులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అది సిపిఎం పార్టీ వల్లనే జరుగుతుందన్నారు. గిరిజన హక్కులకు, చట్టాలకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే సిపిఎం నాయకులు వాలిపోయి గిరిజన పక్షాన అన్ని విధాలుగా పోరాటం సాగిస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దీసరి గంగరాజును, అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాచిపెంట అప్పలనర్సకు ఓటు వేసి అధిక మెజారిటీతో



గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ, ఆ పార్టీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, మండల నాయకుడు పి సత్యనారాయణ, మండల సిపిఎం వార్డు సభ్యులు సిహెచ్ రమేష్, టి పాపారావు, నాయకులు, నూకరాజు, నరేంద్ర ,సింగన్న ,నర్సింగ్ ,పాలికి, పూలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడుగుల ఆశాజ్యోతి పూలే జయంతి



దేవరాపల్లి, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలేనని దళితరత్న, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటరావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించి ముందు తన భార్య సావిత్రిబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేకాక అన్ని కులాలు వారు చదువుకునేలా పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. బిసి,ఎస్సి,ఎస్టి మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నెక్కల్ల నాగమణి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే స్త్రీ పురుష లింగ వివక్ష, కుల బానిసత్వాలపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు . జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రకటించారన్నారు. సమ సమాజ స్థాపన కై అనునిత్యం శ్రమించిన జ్యోతిబా పూలే సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పరవాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం పట్లనిజమైన విశ్వాసం...!!

మందస ఏప్రిల్ 11 మేజర్ న్యూస్::శాసనము ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్లనిజమైన విశ్వాసం,విధేయత చూపుతానని,దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడడానికి, ఒక ఓటరుగా, నా కర్తవ్యమైన “ఓటును”శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో, భయంగాని, పక్షపాతం గాని రాగద్వేషాలు గాని లేకుండా, నోటుకు, మద్యానికి, కులానికి, మతానికి, సంక్షేమ పథకాల ఎరకు లొంగకుండా వివేచన, విచక్షణా జ్ఞానంతో రాజ్యాంగం నాకు కల్పించిన అద్భుతమైన అవకాశం అయినటువంటి ఓటు హక్కును వినియోగించుకుంటానని రాజ్యాంగం మీద ప్రామాణం చేయుచున్నాను.గత కొన్ని సంవత్సరాలుగా యదేచ్ఛగా కొంతమంది అవినీతిపరులైనటువంటి అధికారుల అండదండలతో భూ కబ్జాలు భూదందాలు, సెటిల్మెంట్లు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్తుల ఆక్రమణలు చేస్తూ ఇందుకుగాను రౌడీ మూకలను ప్రోత్సహించుట,అమాయకులను బెదిరించుట,

తన చుట్టూ ఉన్న తొట్టి గ్యాంగ్ పెయిడ్ బ్యాచ్ తో గౌరవంగా జీవనం సాగిస్తున్న వారి వ్యక్తిత్వహననం చేయుట లాంటి నీచమైన, జుగుప్సాకరమైన దిగజారుడు పనులకు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకూడదని నాకున్న విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించి వారిని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి మంచివారినే(%శీ్రీముర్% ఉన్నవారిలో కొంచెం మంచివారిని) ప్రోత్సహిస్తానని శబదం చేస్తున్నా పలాస నియోజవర్గం. ప్రజానీకం...?

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాయకరావుపేట ఏప్రిల్ 11 మేజర్ న్యూస్.పాయకరావుపేట ముస్లిం వీధిలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయింది.దీంతో ఆ గుడిసెలో ఉంటున్న కుటుంబం నడిరోడ్డున పడింది. మానవతా దృక్పథంతో స్పందించిన చోడిశెట్టి వెంకటేష్,కడిమి శివ,బొండాడ రమణ,సిహెచ్ లోవ రాజు,గొల్లపల్లి సాయి,ఎస్.కె షబ్బీర్,ఎస్.రాయుడు బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మంచి మనసు చాటుకున్నారు.

## శ్రీ రాంపురంలో జయహో బి.సి కార్యక్రమం



పాయకరావుపేట ఏప్రిల్ 11 మేజర్ న్యూస్.:మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో క్లస్టర్ 5 లో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ బొంది కాశీ విశ్వనాధ్ సమక్షంలో జయహో బి.సి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతకాయల రాంబాబు,గింజల లక్ష్మణరావు,కంకిపాటి వెంకటేశ్వరరావు,గారా కృష్ణ ప్రసాద్, గోసల కృష్ణ,ధనలక్ష్మి,శాంతమ్మ వేములపూడి అప్పారావు,దువ్వు శ్రీనివాస్,వంకా శివ,అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన లో చేరిక



భోగాపురం ఏప్రిల్ 11(మేజర్ న్యూస్):నెల్లిమర్ల నియోజకవర్గం ముంజేరు జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో పేరాపురం వైసీపీ కి చెందిన ముఖ్య నాయకులు అయిన శ్రీ రౌతు నర్సింగరావు, వార్డ్ మెంబెర్ రౌతు భాస్కర్ రావు మరియు వారి అనుచర గణం శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో గురువారం చేరారు.వైసీపీ పాలన కి విసుగు చెంది పోయమని,నెల్లిమర్లని అభివృద్ధి బాటలో పేట్టే లోకం మాధవి తోనే తమ ప్రయాణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చల్లవాని తోట సర్పంచ్ శ్రీ బూర సతీష్ ,కొలచన రమేష్,కొలచన శరత్, బూర సూరష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమంలో విద్యార్థిని మృతి

### విద్యార్థిని మృతి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### ప్రజా సంఘాల డిమాండ్



జి. మాడుగుల ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం నురుమతి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గురువారం అనుమాన స్పదంగా మృతి చెందింది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అమిడేల కృష్ణవేణి కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం బాత్రూం కి వెళ్లి అక్కడికి అక్కడే మృతి చెందింది. కృష్ణవేణి మరణాన్ని గమనించిన సహచర విద్యార్థులు పాఠశాల యాజమాన్యం కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రయత్నం చేశారు. 108 వాహనం పాఠశాలకు చేరుకునే లోపే విద్యార్థిని మృతి చెందినట్లు సిబ్బంది గుర్తించారు .సదరు విద్యార్థిని తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు కృష్ణవేణి మరణ వార్తను చేరవేశారు. కృష్ణవేణి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆగమేఘాలపై పాఠశాలకు చేరుకొని మరణానికి గల కారణాలను పాఠశాల సిబ్బందికు తోటి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఇంతలో ఇష్టమైన కుటుంబ సభ్యులు కృష్ణవేణి మృతికి పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మృతికి కారకులైన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ఆందోళనతో పాఠశాల ప్రాంగణం ఉద్రిక్తతకు దారితీసింది. మిత్రురాలి తల్లితో పాటు కుటుంబ సభ్యులు పాఠశాలలో ధర్నాను నిర్వహించారు. పండగ కోసం కృష్ణవేణి తన తల్లి ఇంటికి తీసుకెళ్ళింది అని కృష్ణవేణికు గతంలో కీళ్లవాపుల వ్యాధి ఉందని వాటికి సంబంధించిన నాటు వైద్యం తల్లిదండ్రులు చేయించి ఉంటారని అది వికటించే కృష్ణవేణి మృతి చెంది ఉంటుందని పాఠశాల ఉపాధ్యాయులు ప్రకటించడంతో ఉద్రిక్తతలు మరింత ఎక్కువైంది. తన కూతురు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని కేవలం పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే క్రిష్టమైన మృతి చెందిందని తల్లి ఆరోపించారు ఈ ఘటనపై బొంగరం సర్పంచ్ ఉడ్డు లక్ష్మీపతి మాట్లాడుతూ విద్యార్థిని మృతికి కారకులైన వాళ్లకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా కృష్ణ వేణి మృతిపై పలు ప్రజా సంఘాలు , విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి పాఠశాల సిబ్బంది చెబుతున్నట్టు మృతురాలికి కీళ్ల వాపు వ్యాధి ఉంటే పసరు మందు ఎందుకు పుట్టిస్తారని, పాఠశాలకు దింపిన రోజు ఆమె ఆరోగ్యంగానే ఉందని పరీక్షలు శాతం రాసిన ఆమె మరుసటి రోజు ఎందుకు మృతి చెందుతుందని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి పాఠశాల సిబ్బంది నిర్లక్ష్య వ్యక్తుల కారణమని వాళ్ళు ఆరోపించారు. కృష్ణవేణి మూర్తికి ఎవరు బాధ్యులు సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ముస్లిం సోదరులతో కొండపల్లి శ్రీనివాస్



గంట్యాడ ఏప్రిల్ 11(మేజర్ న్యూస్):గంట్యాడ మంలం గంట్యాడ గ్రామంలో గజపతినగరం ఉమ్మడి అభ్యర్థీ లిశ్రీ కొండపల్లి శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో భాగంగా ముస్లిం సోదరులతో కలిసి మషీద్ లో నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముస్లిం సోదరులు అందరికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రంజాన్ పర్వదినం పురస్కరించుకొని అందరికి కుటుంబాలకు మంచి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాని చెప్పారు.

17 సూర్య
శ్రీకాకుళం

# ఎన్నికల నియమావళి జరభద్రం బిడ్డ !

- తణిఖీ ల్లో పట్టుబడుతున్న సామాన్యుల నగదు.
- నరసన్నపేటలో పలు ప్రాంతాల్లో లక్షలనగదు స్వాధీనం!
- నిబంధనల మేరకే తనిఖీలు రెవెన్యూ అధికారులు.



నరసన్నపేట ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్):రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్ రెవెన్యూ అధికారులు ఎన్నికల నియమావళి నిబంధనను అమలు భాగంగా చేపడుతున్న వాహన తనిఖీలలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న నగదు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ వివిధ చెక్ పోస్టుల వద్ద ము మ్మరంగా కొనసాగుతుంది. ఎన్నికల నియమావళి పై సంపూర్ణ అవగాహనతో ప్రజలు నగదు తరలింపు పై నిర్లక్ష్య ధోరణి వీడి దానికి సంబంధించిన రసీదులతో సిద్ధంగా ఉండాలని లేనియెడల స్వాధీనం చేసుకోవడం తప్పదని ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల వేళ తనిఖీలు చేపడుతున్న రెవెన్యూ పోలీస్ సిబ్బందికి భారీ స్థాయిలో నగదు పట్టుబడుతుంది. ప్రజల్లో అవగాహన రాహిత్యం, నిర్లక్ష్య ధోరణి వల్ల నరసన్నపేట నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల్లోనూ కారులలోనూ తరలిస్తున్న నగదును పట్టుకుంటున్నారు. వ్యక్తిగత అవసరాలపై నగదును ఒకచోట నుండి ఇంకొక చోట తరలించే ప్రక్రియలో సామాన్యుల సొమ్ము స్వాధీన పరుచుకునే సంఘటన అధికంగా కనిపిస్తున్నాయి. నరసన్నపేట మండలంలో జమ్ము కూడలి వద్ద ఎన్నికలడిప్యూటీ తహసీల్దార్ గాయత్రీ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉమ్మిలాడ గ్రామానికి చెందిన కె.నీలాద్రి రావు స్వగ్రామానికి కారులో నాలుగు లక్షల రూపాయలతో ప్రయాణిస్తూ ఉండగా స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సంత తోట వద్ద ద్విచక్ర వాహనంలో రెండు లక్షల 30 వేల రూపాయలు ఎం సంతోష్ కుమార్ నుండి స్వాధీనం చేసుకున్నారు. మడపం టోల్గేట్ వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసు రెవెన్యూ సిబ్బంది డిఎల్ పురం వెళ్తున్న ఎల్ శ్రీనివాసరావు చెందిన లక్ష మూడు వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. వివిధ తనిఖీలలో పట్టుబడ్డ ఈ సొమ్మును ఎన్నికల రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లి అనంతర కార్యక్రమాలను ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్నారు.

## రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్ కు
# దిక్సూచి:బగ్గు రమణమూర్తి

- గాంధీనగర్, ప్రశాంతి నగర్ లో ఇంటింట ప్రచారం



నరసన్నపేట ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణం, గాంధీనగర్, ప్రశాంతినగర్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన నరసన్నపేట బిజెపి జనసేన టిడిపి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత అవసరమని రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి లాంటివని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవన విధానాన్ని మారుస్తాయని, చంద్రబాబు విజన్ కలిగిన నాయకుడని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులుగా శాసనసభకు, లోక్ సభకు పోటీ చేస్తున్న అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ రమణమూర్తి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో జనసేన నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, టిడిపి నాయకులు రోనంకి కృష్ణంనాయుడు, గొద్దు చిట్టిబాబు, ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు



నరసన్నపేట ఏప్రిల్ 11 మేజర్‌న్యూస్ : నరసన్నపేట పట్టణంలో పురుషోత్తం నగర్ కాలనీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన శాసనసభ్యులు ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలో చేరిన వైసీపీ కీలక నేతలు నక్క తవుడు,యాదవ సంఘం ఉపాధ్యక్షులు కొర్రాయి క్రిష్ణ యాదవ్, గోలివి శిమ్మయ్య పార్టీ కండువ వేసి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తాం అవకాశం ఇవ్వండి

### ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



నరసన్నపేట ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలోని పురుషోత్తం నగర్ కాలనీ , రాజీవ్ నగర్ కాలనీలో గురువారం ఉదయం ప్రచారం నిర్వహించిన బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా కాలనీలోని ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తూ పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం అవకాశం ఇవ్వండి. అండగా ఉంటాం అంటూ హామీ ఇస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణం,133, 134బూత్ పరిధిలో గల పురుషోత్త నగర్ కోలని రాజీవ్ నగర్ కార్యకర్తలు నాయకులు ఉమ్మడి కూటమి అభ్యర్థి రమణమూర్తి ఘన స్వాగతం ఆహ్వానించారు. వార్డు పరిధిలో గల విధుల్లో పర్యటించి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లోఉమ్మడి కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యంత మెజార్టీతో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలోజనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ,టీడీపీ మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు , కింజరాపు రామారావు ,బేవర రాము , జామి వెంకటరావు, రోనాంకి కృష్ణం నాయుడు ,ఊన్న పెద్దబాబు, కూన రమేష్ , గునుపూరు రామలక్ష్మి , పట్ట జనార్దన్ , గోలివి రామారావు, బోయిన సతీష్ , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార పర్వంలో శంకర సతీమణి ..



శ్రీకాకుళం ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం తులుగు పంచాయతీలో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అధ్యక్షతన, కొయ్యాన జగదీష్, మాధురి ఆధ్వర్యంలో ప్రజా గళం,బాబు సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి ప్రసార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### రెవెన్యూ మంత్రి ధర్మాన సమక్షంలో
# వైఎస్ఆర్సీపీలో పలువురు చేరిక..



శ్రీకాకుళం ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ):శ్రీకాకుళం రూరల్ మండలం,సింగుపురం పంచాయతీ, పల్లివలస గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ ఆశయాలు నచ్చి పాలన నచ్చి మంత్రి ధర్మాన సమక్షంలో పార్టీలో చేరారు. వారికి మంత్రి ధర్మాన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సింగుపురం ఎంపీటీసీ బగ్గు అప్పారావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

# యోగ గురువు, రక్త సేవకుడిగా మారిన వేళ

- ఆరు రోజుల పాపకు ఎస్.డిపి అందించిన ఐఐఐటి ఉద్యోగి

దాతలు రక్తాన్ని చిందిస్తే కదా, ఆపదలో ఉండే వారికి రక్తం ఇవ్వగలుగుతున్నాము.

యువత ఆలోచన విధానంలో మార్పులు రావాలి

- రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు



శ్రీకాకుళం ఏప్రిల్ 11 మేజర్‌న్యూస్ :ఆయనొక యోగా గురువు, అయితేనేమి మంచి మనసుకు, మంచి ఆలోచనలే వస్తాయి అనటంలో సందేహంలేదు. గురువారం అత్యవసర పరిస్థితులలో ఏ-వన్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న , పాలకొండకు చెందిన విజయలక్ష్మి అనే ఆరు రోజుల పాపకు, పదిహేను సంవత్సరాల నివేదిత అనే పాపకు ప్లేట్లెట్స్ తగ్గిపోవటంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేటిలెట్స్ అవసరం కాగా, శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధి నంది ఉమా శంకర్ ప్రేరణతో, ఎచ్చెర్ల రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో యోగ గురువుగా సేవలందిస్తున్న ధనుంజయ రావు ఎంతో మందిలో రక్త దానంపై అవగాహన కల్పిస్తుండటంతో తన తోటి ఉద్యోగి అయిన టి. వెంకటేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అమూల్యమైన తన రక్తపు చుక్కను అందించి ఆ ఆరు రోజుల పాపను, అలాగే మహమ్మద్ రఫీ అనే దాత రెడ్ క్రాస్ ప్రతినిధి జి. పవన్ కుమార్ ద్వారా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇద్దరి ప్రాణాలను కాపాడారు. విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు, యోగ గురువు ధనుంజయ రావును, రక్తాన్ని చిందించిన ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ ను, మహమ్మద్ రఫీని అభినందించి మాట్లాడుతూ రక్త దాతలకోసం ఎంత చెప్పినా తక్కువేనని, చాలా మందికి రక్త దానంపై అపోహలు ఉన్నాయని, ఆరోగ్యంగా ఉన్నా రక్తమివ్వటానికి భయపడుతున్నారన్నారు. నాకెందుకు ఈ బాధ అనో, నా లోనే రక్తం లేదు, నాకే రక్తం చాలదు అనే భావన చాలా మందిలో ఉందని, అది చాలా తప్పు అని, వారికో, లేదా వారి కుటుంబ సభ్యులకు రక్తం అవసరమైనప్పుడు మాత్రమే వారికి రక్త అవసర, ఏంటో తెలుస్తుందని, అపోహాలు వీడి రక్త దానానికి అందరూ ముందుండాలని, రక్త దాతలు రక్తాన్ని చిందిస్తే కదా, ఆపదలో ఉండే వారికి రక్తం ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ద్వారా సేవలందిస్తున్న నంది ఉమా శంకర్, జి. పవన్ కుమార్ లతో పాటు గ్రూప్ లో ఉండే ప్రతి ఒక్క సభ్యునికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. రక్త దానంపై అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరవ సెమిస్టరు చదువుతున్న విద్యార్థినిలు బి. శృతి, ఎం. గాయత్రీ, యు.దీపిక, ఎస్. పావని, జి. ఉష, టి. ఈశ్వరి, వి. సునీత, కె. శిరీష, జి. సువర్ణ లను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, సామాజిక సేవకులు ఉర్లాం. శివతేజ, మదర్స్ లవ్ ఫౌండేషన్ రౌతు సుప్రజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు చిన్మయ రావు, అనంతపల్లి నర్సింగ రావు, బి. సతీష్, గుణాకర్, వెంకటేష్, కోమలి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిబా పూలే

### డిఆర్ఓ ఎం.గణపతి రావులి



శ్రీకాకుళం, ఏప్రిల్ 11( మేజర్ న్యూస్ ): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే, సావిత్రి భాయ్ పూలే దంపతులిద్దరూ నిస్వార్థ సేవలందించిన మహనీయులని వారిద్దరూ అమరజీవులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని డిఆర్ఓ ఎం.గణపతి రావు అన్నారుగురువారం జ్యోతిబా పులే 198వ జయంతి ఉత్సవాల సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి డిఆర్ఓ ఎం గణపతి రావు జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలననుసరించి ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుంది అన్నారు. బలహీన వర్గాల వారిని అక్షరాస్యులుగా చేయడానికి పూలే ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘననివాలి అన్నారు. రైతు సమస్యలపై అమితాశక్తి ప్రదర్శించి వివిధ ప్రాంతాల్లో ఉద్యమించిన బహుజన సామాజిక విప్లవోద్యమ పితామహులు మహాత్మా జ్యోతి బాపూలే అని అయన ఆశయాలను కొనసాగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు చెయలేని పని అంటూ ఏమిలేదన్నారు. తల్లి, దండ్రులు పిల్లలకు సమాజంలో అన్నికులాల వారు సమానమే అని తెలియజేసి పిల్లలో సామాజికత్వం పెపొందించాలన్నారు. ప్రతీ సంఘసంస్కర్త నుండి మనం ఎంతో తెలుసుకోని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారుకార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే వెనుక బడిన కులాల వారికి అయన చేసిన పలు అంశాలు గుర్తు చేశారు. పూలే గారి అడుగు జాడల్లో అంబేద్కర్ నడిచారన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి కీలక పాత్ర వహించారన్నారు. మహిళలకు సమాజంలో విద్య అవసరం అని గుర్తించన మహోన్నత వ్యక్తి అటువంటి మహనీయుల అడుగుజాడల్లో అందరూ నడవలన్నారుకార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇ. అనురాధ మహాత్మా జ్యోతిబా పూలే జీవిత చరిత్రలో కొన్ని ముఖ్యమైన అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, జిల్లా బి.సి సంఘం ఉపాధ్యక్షులు గుత్తి చిన్నారావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అన్ని వర్గాలకు నష్టం: ఎంపీ రామ్మోహన్ నాయుడు.

- మోదీ, చంద్రబాబు. పవన్ కళ్యాణ్ త్రిమూర్తులులా మనకు అండ.



శ్రీకాకుళం ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ):ఆదర్శవంతంగా పొట్టి శ్రీరాములు మార్కెట్‌శాసించే స్థాయి వున్నా పనులు చేయలేని దౌర్భాగ్యంలో వైకాపా మంత్రులు. యువ నాయకులు రామన్న, శంకరన్న.రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకోసం, రాష్ట్రన్ని బతికించుకోవడం కోసం ఎన్డియే కూటమిని గెలిపించకోవాల్సిన అవసరం ఉందని కూటమి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి త్రిమూర్తులులా మోదీ, చంద్రబాబు. పవన్ కళ్యాణ్ ప్రజల వెంట ఉంటారని భరోసానిచ్చారు. స్థానిక పొట్టి శ్రీరాములు మార్కెట్, దమ్మల వీధి తదితర ప్రాంతాల్లో శుక్రవారం పాండ్రంకి శంకర్ ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ చేపట్టిన ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం. జనసేన, బీజేపీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు కలసిరాగా యువ నాయకులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్ ఇంటింటి ప్రచారం చేసి మార్కెట్లో పర్యటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ. గతంలో టీడీపీ పాలనను, గత అయిదేళ్లలో వైసీపీ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. జగన్ పాలనలో కష్టాలు, నష్టాలే తప్ప ఏ వర్గమూ ఆనందంగా లేదని చెప్పారు. ఎప్పుడు ఎవరికీ ఏ సమస్య వచ్చినా బాబు హయాంలో నాయకులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేవారని. సమస్యలపై తక్షణమే స్పందించే గుణాన్ని చంద్రబాబు నాయకత్వం అందించిందన్నారు. వైకాపా హయాంలో మీవెంట నేనున్నా అంటూ చెప్పే దైర్యం ఒక్క నాయకుడికి లేదని విమర్శించారు. నాడు హామీలమీద హామీలు ఇచ్చి నేడు ఒక్క పని చేయలేదని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, స్టేడియం పనులు ముందుకు సాగలేదని, 33కోట్ల నిధులు కేటాయించి శంకుస్థాపన చేసిన ఆమదాలవలస రోడ్డు పనులు ఏడాదిలో పూర్తి కావాల్సినా అయిదేళ్లలో కూడా పూర్తిచేయకుండా ఎంతోమంది ప్రాణాలు బలితీసుకున్నారని దుమ్మెత్తిపోశారు. వైకాపా దుర్మార్గపు పాలనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లతో వ్యాపారం చేసారని. అసలైన లబ్దిదారులకు ఇళ్లు, వారు కట్టిన డబ్బులు ఇవ్వకుండా అమ్ముకున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఇతర రాష్ట్రాలు సద్వినియోగం చేసుకుంటుంటే.. జగన్మోహన్ రెడ్డి మాత్రం దోపిడీపైనే దృష్టి పెట్టారని మండిపడ్డారు. చెత్త పన్నులకు కూడా సిద్ధపడ్డారు కానీ పేదల కష్టాలు పట్టించుకోలేదని అన్నారు. పొట్టి శ్రీరాములు మార్కెట్ అభివృద్ధి చెందింది తెలుగుదేశం హయాంలోననే విషయం మార్కెట్లో ప్రతి వ్యాపారస్తునికి తెలుసన్నారు. మార్కెట్ కమిటీ విషయంలో ఏనాడు తాము రాజకీయం జోడించిలేదని, మార్కెట్ అభివృద్ధికి వ్యాపారులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని ఇచ్చామని, నేడు ఆ పరిస్థితి లేదని వివరించారు. జిల్లాలో ఏ కుటుంబంలో శుభకార్యం జరిగినా ఈ మార్కెట్ నుంచే ప్రారంభం కావాలని, అటువంటి మార్కెట్లో నేడు సమస్యలు తిష్ట వేశాయని చిన్న వ్యాపారులు మొదలు పెద్ద వ్యాపారులు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు. ఎంపీగా తనను ఎమ్మెల్యే గా శంకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. యువతగా రామన్న, శంకరన్న మీ వెంట ఉంటారని హామీనిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ మాట్లాడుతూ జిల్లాకే పెద్ద మార్కెట్ గా పేరున్న పొట్టి శ్రీరాములు మార్కెట్ దయనీయ స్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేసారు. తోపుడు బండి వ్యాపారులు, హమాలిలు, పెద్ద వ్యాపారస్తులు కూడా మార్కెట్ దుస్థితి పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తాము ఎన్డియే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పొట్టి శ్రీరాములు మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెటగా తీర్చి దిద్దుతామని, పారిశుధ్య సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు విద్యుత్ దీప కాంతులతో మార్కెట్ లో ఆహ్లాదకర వాతావరణాన్ని, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీనిచ్చారు. వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారి అభివృద్ధికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు

# ఇంటింట ప్రచారంలో గౌతు శిరీష..

### ప్రజలు నడ్డి విరిచిన వైసిపికి బుద్ధి చెప్పండి.



పలాస ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ):పెదంచల, చినంచల పంచాయతీ లో ఇంటిటా ప్రచారం గౌతు శిరిష చేశారు. పెదంచల, గోదావరిపురం, కొండూరు ఇంటింటా ప్రచారంచేశారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజలకు అనేక విధాలుగా వైసీపి ప్రభుత్వం నడ్డి విరిసిందని. రాష్ట్ర అభివృద్ధి ఒక తెలుగుదేశం వల్లే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరికట్ల విఠల్ రావు, తలగాన నరసింహారావు మూర్తి,సంతోష్ కుమార్ నాయుడు, శ్రీహర్సా,దుర్గారావు, పిరికట్ల ధనంజయ, పాపారావు, గుమ్మడి నారాయణ, చక్రదర్, అట్టాడ వాసు, మరఖండేయలే, నర్సింహులు, సాయిరాం, నీలాచలం, విష్ణుమూర్తి, తిరుపతి, జగన్, కాళి దాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)
# ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల

శ్రీకాకుళం ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ):వచ్చే విద్యా సంవత్సరం 2024-25కు గానూ రాష్ట్రంలో ఉన్న 164 ఏపీ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)ల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఏప్రిల్ 21 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్.సురేష్ కుమార్ గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు అన్ని మండలాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు https://cse.ap.gov.in లేదా https://apms.apcfss.in/StudentLogin.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు/ ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు.

# సోదర భావానికి ప్రతీక రంజాన్

### ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన రమణమూర్తి



నరసన్నపేట ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ): పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆదర్శవంతమైన దాన స్వభావాన్ని తెలియజేసే రంజాన్ అందరికీ దాతృత్వాన్ని నేర్పుతుందని, ఉన్నదానితో సంతృప్తిగా జీవించడం దానధర్మాలు చేయడం ముస్లిం ఆచారాల్లో ప్రధానమైన ఈ రంజాన్ పర్వదినం సమ సోదర భావాన్ని తెలియజేస్తుందని రమణమూర్తి అన్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ సందర్భంగా ఆనందోత్సాహాలతో పండగను జరుపుకోవాలని అభిలాషించారు.

# జగన్ చేతిలో మరోసారి మోసపోవద్దు: ఎంజీఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 11. మేజర్ న్యూస్.....జగన్మోహన్ రెడ్డిని నమ్మి మరోసారి మోసపోవద్దని పాతపట్నం నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు (ఎంజీఆర్) అన్నారు. మెలియాపుట్టి మండలం తంగిని, భావనాపురం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నానని చెప్పి రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా జగన్ రెడ్డి వదిలేశారని ఆరోపించారు. ఎన్‌డిఏ కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కొరకు తనకు పాతపట్నం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలపై గ్రామాలలో అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి పాతపట్నం ఎమ్మెల్యేగా మామిడి గోవిందరావును, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, బిజెపి నాయకులు సలాన రాఘవరావు, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు, సేనాపతి రవికుమార్ ,డి .రమేష్ ,ఎస్ .తిరుపతిరావు ,తిరునగరి ప్రసాద్ ,నెమలపూరి తారకేశ్వరరావు, నక్క వెంకట్రావు వంజంగి రమేష్ ,సవర రవి , భాస్కరరావు పైల రవి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎంజీఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 11. మేజర్ న్యూస్....మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలో జామియా మసీదులో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాత పట్టణం నియోజకవర్గం ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.